తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
29 మార్చి 2026
Follow :











# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

## లేకపోతే ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయి : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

### ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద బైఠాయించిన ఆశా వర్కర్లు



**ముషీరాబాద్,మార్చి 28(జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 వేతనం అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలనీ జనగామ నియోజక వర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మేరకు శనివారం శనివారం తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద ఆశా వర్కర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా రాజేష్ రెడ్డి, ముఠా జైసింహా లు హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు...ఆశా వర్కర్లకు కేవలం వేతన పెంపు మాత్రమే కాకుండా, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా స్పష్టమైన విధానం తీసుకురావాలని, ప్రతి 1000 మంది జనాభాకు ఒక ఆశా కార్యకర్తను నియమించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ ఆందోళన తో ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఆశా వర్కర్లను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. నిరసనకు ముందుగా అనుమతి ఇచ్చి, తర్వాత ఆశా వర్కర్లను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

### ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్



**రాజేంద్రనగర్,మార్చి 28(జనం సాక్షి) :** ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు.శనివారం "అరైవ్ అలైవ్ " కార్యక్రమం 3వ దశలో భాగంగా రాళ్లగూడ ఎక్స్ రోడ్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్యాబ్, ఆటో డ్రైవర్లు, సాధారణ ప్రజలను లక్ష్యంగా చేసుకుని చేపట్టారు.
ఈ సందర్భంగా రక్షణాత్మక డ్రైవింగ్, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదనే నియమం, హెల్మెట్ వినియోగం, తప్పు దారిలో వాహనం నడపడం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏబుల్ 8 సిబ్బంది పాల్గొన్నారు.

## కుల వివక్షకు యువకుడు బలి

- దళిత యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడని తండ్రి ఆస్తి నిరాకరణ
- సెల్ టవర్‌పై నుంచి దూకి ఆత్మహత్య
- ఇద్దరు చిన్నారుల తండ్రి నరేందర్ మృతి
- పోలీసులు కేసు నమోదు.. దర్యాప్తు

➤ మెయిన్‌లో..

## లోక్ అదాలత్ వివాదాల పరిష్కారం

- ఇరువురి అంగీకారంతో కేసుల రాజీ
- పోలీస్ శాఖ న్యాయవ్యవస్థకు సహకారం
- ప్రజలు పోలీస్ న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంచాలి
- జిల్లా న్యాయమూర్తి చంద్ర కిషోర్
- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



➤ మెయిన్‌లో..

# ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దండి

- అర్హులైన వారందరికీ క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలి
- గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచన



**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 28 (జనం సాక్షి):** ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే దిశగా ప్రజా ప్రతినిధులు పని చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు.
మాడుగుల్ చిట్టంపల్లి డిపిఆర్సి భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అతి కీలకమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ చేరాలని, దీనికి ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇంటి పన్నులు, వ్యాపార దుకాణాల పన్నులు, ఇతర ఆదాయ వనరులను సమకూర్చుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్య ఉంటే మోటార్లు మంజూరు చేసి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ పనులకు రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు.
గ్రామాల్లో బాల్యవివాహాలు, సామాజిక రుగ్మతలు, రోడ్డు ప్రమాదాలు వంటి అంశాలపై అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో డ్రాప్‌అవుట్ తగ్గించడం, అంగన్వాడీల్లో సామ్ మామ్ పిల్లలను గుర్తించి పోషకాహారం అందించడం వంటి కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని సూచించారు. ఏప్రిల్ 2వ తేదీన ప్రతి గ్రామంలో గ్రామ సభలు తప్పనిసరిగా నిర్వహించాలని, 6 గ్యారంటీలు, రైతుబంధు, రైతుబీమా, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, రేషన్ కార్డులు వంటి పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కలెక్టర్ సర్పంచులకు సూచించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సుధీర్, డిపిఓ జయసుధ, శిక్షణ మాస్టర్ ట్రైనీలు వినయ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచులకు శిక్షణ ధృవీకరణ పత్రాలు అందజేశారు.

### బంట్వారంలో వృథాగా మంచినీరు..

## అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**బంట్వారం (జనంసాక్షి):** బంట్వారం మండల కేంద్రంలోని రెండవ వార్డు చర్చి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి గత కొన్ని నెలలుగా నీరు వృథాగా పోతోంది. అధికారులకు, గ్రామ పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వేసవిలో నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉన్నందున, ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకుకు నల్లా ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు (జనంసాక్షి):** ఆశ్రమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రం సేడం తాలూకా రాఘవపూర్‌లో తిప్పయ్య ముత్య ఆధ్వర్యంలో నిర్వహించే జాతర ఉత్సవాలకు తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ముఖ్య అతిథిగా జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. తిప్పయ్య ముత్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ జాతర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, రాములు, హరిచందర్, భక్తులు తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యే నిధులతో..

## 13వ వార్డు అభివృద్ధికి బాటలు

- వార్డుల అభివృద్ధి పరచడమే లక్ష్యం
- మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులతో పనులు ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్‌ర్సన్ నీరజబాల్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డు మిత్ర నగర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే నిధులతో.. సిసి రోడ్లు రూ. 10 లక్షలు , మురికి కాల్వలు రూ. 5లక్షలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి మాట్లాడుతూ 13వ వార్డులో గతంలో కోటి రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా..వివిధ అభివృద్ధి పనుల కోసం పదమూడవ వార్డులో కోటి యాభై లక్షల నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. గ్రీన్ సిటీ కాలనీ, మార్కెండే య కాలనీ, మిత్ర నగర్ తదితర కాలనీలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. వార్డుల అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, కోకట్ గ్రామ సర్పంచ్ పబ్బన్ గారి రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, డిఈ కృష్ణ, ఏఈ గౌతమ్, ఏపీ ఓ జనార్దన్, టి ఎ నీలకంఠం, ఎఫ్ ఎ రమేష్, ఎంక పల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, చంద్రా రెడ్డి, దివాకర్ రెడ్డి, కాలనీ వాసులు విజయమ్మ, లత, గోవిందా రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆటిజం చిన్నారుల్లో 'జీర్ణక్రియ-మెదడు' సంబంధంపై అవగాహన

- ప్రత్యామ్నాయ చికిత్సలపై అపోహలు వద్దు
- టీఎస్ఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు



**మల్కాజిగిరి మార్చి 28 (జనంసాక్షి):** ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న చిన్నారుల్లో ఎదురయ్యే జీర్ణకోశ సమస్యలు, అందుబాటులో ఉన్న ఆధునిక మరియు ప్రత్యామ్నాయ చికిత్సా పద్ధతులపై రెయిన్ బో హాస్పిటల్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్ జైన్ చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'బియాండ్ మిత్స్' పేరిట కవాడిగూడలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అభిషేక్ జైన్, టీఎస్ఆర్ఎస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పూజా ఝా నాయర్, న్యూట్రి న్యూరాన్ వ్యవస్థాపకు రాలు డాక్టర్ నిరీ శ్రీకాంత్ హాజరయ్యారు. సదస్సులో డాక్టర్ అభిషేక్ జైన్ మాట్లాడుతూ. ఆటిజం చిన్నారుల కోసం అందుబాటులో ఉన్న వివిధ ప్రత్యామ్నాయ చికిత్సలను చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా 'ల్యూకోవిరిన్' చికిత్స , దానికి సంబ ంధించిన 'ఫ్రాట్' పరీక్షల ప్రాధాన్యతను తెలిపారు. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన 'స్టెమ్ సెల్ థెరపీ' ఇంకా పరిశోధన దశలోనే ఉందని, దీనికి ప్రధాన వైద్య సంస్థల నుండి అధికారిక ఆమోదం లభించలేదని తల్లిదండ్రులకు స్పష్టం చేశారు. డాక్టర్ నిరీ శ్రీకాంత్ మాట్లాడుతూ, శరీరంలోని జీర్ణ వ్యవస్థకు, మెదడు పనితీరుకు మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని వివరించారు. పొట్టలోని సూక్ష్మజీవుల సమతుల్యత సజావుగా ఉంటే, అది ఆటిజం ఉన్న పిల్లలలో మానసిక ఎదుగుదలకు, ప్రవర్తనా మార్పులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సుమారు 120 మంది తల్లిదండ్రులు మరియు నిపుణులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్న ఈ సదస్సులో వైద్యులు పలువురి సందేహాలకు సమాధానం ఇచ్చారు. తల్లిదండ్రులలో ఉన్న ఎన్నో అపోహలను ఈ సదస్సు తొలగించిందని డాక్టర్ పూజా ఝా నాయర్ తెలిపారు.

## బంట్వారం బస్టాండ్లో మరుగుదొడ్లు లేక ప్రయాణికుల అవస్థలు

- కనీస సదుపాయాలు లేని వైనం
- ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు



**బంట్వారం మార్చి 28 (జనంసాక్షి):** బంట్వారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో కనీస సదుపాయాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఎక్కువగా అవస్థలు ఎదుర్కొంటున్నట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళలు, చిన్నపిల్లలకు పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని తెలిపారు. బస్టాండ్ పరిసరాల్లో శుభ్రత కూడా సరైన స్థాయిలో లేకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బస్టాండ్కు పేరుపలక లేకపోవడం, అందులో ఉన్న రెండు షటర్లు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ షటర్లను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. ప్రజా రవాణాకు ముఖ్య కేంద్రంగా ఉన్న బస్టాండ్లో ప్రయాణికులకు కనీస వసతులు కల్పించడం అధికారుల బాధ్యత అని గుర్తుచేశారు. వెంటనే మరుగుదొడ్లు నిర్మించి, శుభ్రత చర్యలు చేపట్టి, అవసరమైన మెరుగైన సౌకర్యాలు అందించాలని మండల ప్రజలు, సంబంధిత అధికారులను, నాయకులను కోరుతున్నారు.

### ఉప్పల్‌లో స్టాక్ మార్కెట్ మోసం..

## టెలిగ్రామ్ గ్రూప్ పేరుతో దోపిడీ!



**ఉప్పల్, (జనంసాక్షి):** స్టాక్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయని నమ్మించి మోసగాళ్లు మరోసారి ప్రజలను బురిడీ కొట్టించిన ఘటన ఉప్పల్‌లో వెలుగులోకి వచ్చింది. ఉప్పల్‌కు చెందిన రణవీర్ సింగ్ అనే వ్యక్తి రూ. 43,000 వరకు నష్టపోయాడు. వివరాల ప్రకారం, మోసగాళ్లు ఫేక్ టెలిగ్రామ్ గ్రూపుల్లో చేర్చుకు ని, ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. ఈ నమ్మకంతో డబ్బు లు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని, అనంతరం గ్రూప్‌ను క్లోజ్ చేసి పరారయ్యారు. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు, ఇలాంటి నకిలీ ట్రేడింగ్ సలహాలను నమ్మవ ద్దని ప్రజలను హెచ్చరిస్తున్నారు. అధికారికంగా రిజిస్టర్ అయిన ప్లాట్‌ఫామ్‌ల ద్వారానే పెట్టుబడులు పెట్టాలని సూచిస్తున్నారు.

## వేసవి కాలం దృశ్య పర్వతాపురంలో

### చలివేంద్రాలు ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్

చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి పర్వతాపురంలో మాజీ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అథిధిగా హాజరై ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు చిలిముల జగదీశ్వర్ రెడ్డి ,నాయకులు పప్పుల అంజిరెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, అజయ్ రెడ్డి ,దుబ్బాక నరేందర్ గౌడ్ , బండి శ్రీరాములు గౌడ్ , గుల్లపల్లి సత్యనారాయణ గౌడ్ , రాజ్ కుమార్ రాయుడు , కె.వి గౌడ్ గారు,ప్రభాకర్ గౌడ్ , చిలుముల శంకర్ రెడ్డి , యాది రెడ్డి ,బొమ్మల నరహరి , యాసారం వెంకటేష్ , బద్ధం సాయిరాం రెడ్డి , బిజిలి యాదగిరి , శివ గారు,మరియు బిఎస్ కేజీ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ముఖ్యంగా శంషాబాద్ మండలం ప్రజలు సంతోషంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనేగౌని నరసింహ గౌడ్, శంకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కృషితో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు

**నూతన ట్రాన్స్ఫారంని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ దుబ్బా సోనియా దర్శన్**

**మొయినాబాద్, (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగంలోని 14వ వార్డులో గత కొన్నేళ్లుగా విద్యుత్ సమస్యతో నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటీవలే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన 14వ వార్డు కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాడు. 14వ వార్డులో గత కొన్నేళ్లుగా విద్యుత్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ .. ఇటీవలే చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసి సమస్యను వివరించారు. తక్షణమే నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని, రాతపూర్వకంగా లేఖ రాశారు. దీంతో శనివారం విద్యుత్ అధికారులు నూతన ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేశారు. నూతన ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవానికి మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ దుబ్బ సోనియా దర్శన్ ముఖ్య అతిథిగా హాజరై నూతన ట్రాన్స్ఫారంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సురంగంలోని 14వ వార్డులో ప్రజలు క్వార్టర్స్ వద్ద 150 ఇళ్లు నిర్మాణం చేసుకొని నివసిస్తున్నారని, అక్కడి ప్రజలకు విద్యుత్ సమస్య తలెత్తడానికి ప్రధాన కారణం 25కేవీ విద్యుత్ ట్రాన్స్ఫారం ఉండడంతో నివాస గృహాలకు విద్యుత్ వినియోగం పెరగడంతో రోజుకు ఎన్నో సార్లు కరెంటు పోతుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, విద్యుత్ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసి సమస్యను వివరించడం జరిగిందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితోనే నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ.. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఏఈ బానోతు హాము, లైన్మెన్ యాదయ్య, గ్రామ మాజీ వార్డు సభ్యులు ఎల్గని అంజయ్య గౌడ్, కరోళ్ల భాస్కర్, ఎల్గని అశోక్ గౌడ్, కందికొండ శ్రీకాంత్, కందికొండ మైసి, కొత్తపల్లి విక్రంరెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, ముద్దాపురం రాఘవేందర్, కర్రోళ్ల నర్సింగ్ రావు, బొర్రా బిక్షపతి, సోమ వెంకటేష్ యాదవ్, సోమ రమేష్ యాదవ్, జంగయ్య, ఎల్గని చిరంజీవి, ఎల్గని శ్రీకాంత్, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

### మూసీ ప్రక్షాళన అవగాహన

## సదస్సుకు మణికొండ యువత హాజరు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** ముసి నది శుద్ధి, పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మూసీ ప్రక్షాళన అవగాహన సదస్సుకు మణికొండ నుండి యువత భారీగా తరలి వెళ్లింది. ఈ కార్యక్రమానికి మణికొండ యువత విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, భారత రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు అజయ్ నాయకత్వంలో వెంకట్ చకిలం, సాయి తేజ, ప్రశాంత్, తేజ బుపతి, ధనరాజ్, సచిన్, శివ ముదిరాజ్, ఉసేన్ పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి సన్నాహక సమావేశం

### మహనీయుల ఉత్సవ కమిటి చైర్మన్‌గా రాంచందర్

**వికారాబాద్, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మహనీయుల ఉత్సవ కమిటి చైర్మన్ గా ఎర్రవల్లి గ్రామానికి చెందిన రాంచందర్ ను శనివారం నాడు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,జిల్లా అధికారులు సమక్షంలో ఎన్నుకున్నారు, దాదాపు 30 సంవత్సరాల క్రితం నుండి విద్యార్థి దశనుండి ఎస్ఎఫ్ఐ నాయకునిగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటు యువజన సంఘాలు, కార్మిక సంఘాల్లో, దళిత సంఘాల్లో మూడు దశబ్దాలుగా అనేక ప్రజా పోరాటాల ద్వారా రాణించిన రాంచందర్ ప్రస్తుతం నవతెలంగాణ వికారాబాద్ ప్రతినిధిగా కొనసాగుతూ ప్రజా ఉద్యమాల్లో చురుకైన నేతగా రానిస్తున్నారు, 2026 సంవత్సరం మహనీయుల ఉత్సవ కమిటి చైర్మన్ గా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ మహనీయుల జయంతుల వేడుకలకు చైర్మన్ గా అవకాశం కల్పించిన సోదరులు దళిత సంఘాల నేతలకు జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు, బాబు జగ్జీవన్ రామ్ జయంతి, జ్యోతిబాపూలే జయంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సమన్వయంతో ఘనంగా నిర్వహించుకుందామని, బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఏర్పాటుకు కృషి చేద్దామని, జిల్లా వ్యాప్తంగా మహనీయుల జయంతి సందర్భంగా వ్యాచారచన పోటీలు ప్రతి పాఠశాలలో పెట్టేలా కలెక్టర్ నిర్ణయం తీసుకోవాలని, జరగబోయే జయంతుల వేడుకలు సమిష్టిగా విజయవంతం చేద్దామన్నారు.



## నందిగామలో పత్తి గోదాంలో అగ్ని ప్రమాదం



**నందిగామ (జనంసాక్షి) :** నందిగామ మండల శివారులో శ్రీకృష్ణ సీసీఐ పరిశ్రమ గోదాంలో శనివారం ఉదయం సుమారు 7.30 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పండిన పత్తిని నిల్వ ఉంచారు. ఈ ప్రమాదంలో20,800 బెల్స్ దగ్ధమైనట్లు ఇన్స్పెక్టర్ ప్రసాద్ వెల్లడించారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే రెండు అగ్నిమాపక దళాలతో యుద్ధ ప్రాతిపదికన మంటలను ఆర్పినట్లు, ప్రమాదంలో పరిశ్రమలో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఎంత ఆస్తి నష్టం సంభవించింది అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఈ సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని జనం చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై ఇన్స్పెక్టర్ ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

**బొంతు శ్రీదేవి యాదవ్**

**కాప్రా, (జనంసాక్షి) :** చర్లపల్లి, కుషాయిగూడ డివిజన్ లోని సమస్యలు పరిష్కరి ంచాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని బొంతు శ్రీదేవి యాదవ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని దోమల, సానిటేషన్ , ప్రజలను వైరల్ జ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధుల నుండి రక్షించేందుకు తక్షణమే ఫాగింగ్, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. శానిటేషన్ సిబ్బంది కొరత గత స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించినట్లుగా, డివిజన్ విస్తరణ కారణంగా సిబ్బంది కొరత ఉన్నదని మరోసారి గుర్తు చేశారు.కొత్త సిబ్బంది నియామకం వయోపరిమితి దాటిన సిబ్బందిని స్థానంలో కొత్త సిబ్బందిని నియమించి పారిశుధ్య వ్యవస్థను బలోపేతం,ప్రజల ఆరోగ్యం ప్రాధాన్యం: ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా అధికారులు అత్యవసరంగా స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా తక్షణ చర్యలు తీసుకుని, పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సాధించాలని ముందు శ్రీదేవి యాదవ్ కమీషనర్ కోరారు.




## నేడు ఉల్లాస్ పరీక్ష

**పరిగి (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని రేపు తేదీ 29/03/2026 నాడు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ లింగ్"ఉల్లాస్ – అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలలో ఉన్నటువంటి సభ్యులకు 34 గ్రామ పంచాయతీల పరిధిలో 39 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాలలో 2625 మంది మహిళలు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలు ఉదయం7-00 గంటల నుండి సాయంత్రం5-00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఇట్టి పరీక్షలు గ్రామ సంఘం వివో ఏ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, మరియు పంచాయతీ సెక్రటరీల పర్యవేక్షణలో నిర్వహించబడతాయి.

## బెట్టింగ్ ఊబిలో పడొద్దు

**ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి**



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్ ను కేవలం క్రీడాగా ఆస్వాదించాలని బెట్టింగ్ ఊబిలో పడి జీవితా లను నాశనం నాశనం చేసుకోవద్దని ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి విజ్ఞప్తి చేశాడు కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇతరత్రా యాప్లపై చర్యలు తీసుకోవాలని కోరారు మంచి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని అదేవిధం గా అప్పుల ఉబికిలో కూరుకుపోయి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తల్లి దండ్రులను ఇబ్బంది పెట్టొద్దని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన కోరారు.

## గ్రామ పాలనలో వార్డు ముంబర్లు కీలక పాత్ర వహించాలి

**ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు కాల్వ కుమార్**

**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** మంచాల గ్రామీణ పరిపాలనలో సర్పంచులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పరిపాలనలో భాగస్వాములు కావాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కాల్వ కుమార్ అన్నారు . మండల కేంద్రంలో వార్డు సభ్యుల శిక్షణా కార్య క్రమములో పాల్గొని మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి సహకారముతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత ఎంతో ఉన్నదని అందుకుగాను ప్రతి వార్డు సభ్యుడు నైతిక విలువలను, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవడంతో పాటు, రాజకీయాల పై అవగాహన పెంచుకొని గ్రామాల అభివృద్ధిలో సంపూర్ణ బాధ్యత వహించాలని అన్నారు. సాధారణ ప్రజలతో జీవనం కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాల కోసం గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, టీఓపిలు రాజ్ కుమార్, పర్వాన్, సంపత్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణలో 12వ షోరూంను ప్రారంభించిన ఫెనెస్టా

**ఖైరతాబాద్, మార్చి 28 (జనంసాక్షి) :** దేశంలోని ప్రముఖ విండోస్, డోర్స్ బ్రాండ్ అయిన ఫెనెస్టా తెలంగాణలో తన ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు జడ్చెర్లలో కొత్త షోరూమ్ ప్రారంభించిం దని ఫెనెస్టా బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ ఈ నూతన షో రూం ద్వారా స్థానిక వినియోగదారులకు ఫెనెర్జీ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు నా ణ్యత కలిగిన ఫెనెస్ట్రేషన్ పరిష్కారాలను అందిం చే వన్-స్టాప్ షాప్ గా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న నివాస, వాణిజ్య విభాగాల్లో ప్రపంచ స్థాయి ఫెనెస్ట్రేషన్ పరిష్కారాలను అందిం చాలన్న సంస్థ నిబద్ధతను మరింత బలపరుస్తుం దని తెలిపారు. ప్రీమియం బిల్డింగ్ సొల్యూషన్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఫెనెస్టాకు కీల కమైన మార్కెట్‌గా తెలంగాణ కొనసాగుతోందని తెలిపారు.



## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

**రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ దోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి**



**తలకొండపల్లి (జనంసాక్షి):** గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేయడానికి కృత నిశ్చయంతో పని చేస్తామని సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని పడకల్ గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన ఉపాధి హామీ నిధులు రూ,5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ పెద్దలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..పడకల్ గ్రామాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి,ఎంపీ డాక్టర్ మల్లు రవి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్, పంచాయతీ సెక్రెటరీ కుమార్,వార్డు సభ్యులు జోగు విజయ్,జిల్లెల సువాసిని, లట్టుపల్లి వసంత రంగారెడ్డి,అబ్దుల్ వాజీద్ ,బురిగళ్ళ రాధిక,రమేష్, బండగళ్ళచందు,చెవిటి విజయమ్మ,జేనిగే నరసింహ,చెవిటి విజయ్ కుమార్,నాయకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ వేలంపాట



**మర్పల్లి (జనంసాక్షి):** మర్పల్లి గ్రామ పంచాయతీ తైబజార్ వేలంపాట 2026- 27 కు గాను గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ ఆధ్వర్యంలో ఈ నెల 30న (రేపు) ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలం పాట నిర్వహించబడును అని గ్రామ కార్యదర్శి లక్ష్మీ కాంత్ శనివారం తెలిపాడు. ఈ వేలం వేలంపాటలో పాల్గొనే వారు 2 వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని, వేలం పాటలో తై బజారు దక్కించుకున్న వారు. గ్రామ పంచాయతీ అనుసరించిన రేట్ల ప్రకారమే వసూలు చేయాలని, వేలం పాట పాడిన వారు మొత్తంలో సగభాగం అదే రోజు చెల్లించాలని ఆయన తెలివారు. మిగతా సగభాగం 6 నెలల లోపు చెలి చెల్లించాలన్నారు.

## నేడే ఉచిత హోమియో వైద్య శిబిరం

**యాచారం మార్చి 28 (జనంసాక్షి) :** యాచారం మండలం నక్కర్త-మేడిపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి. రవీందర్ గుప్త తెలిపారు. మహదేవ్ హోమియో క్లినిక్ డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరం లో నిపుణులు బీపీ, షుగర్ పరీక్షలు జరుపనున్నారన్నారు. బీపీ, షుగర్ వ్యాధికి పరీక్షలు, జనరల్ చెకప్ చేస్తారన్నారు. అవసరమైన వారికి సరిపడా మందులు ఇస్తారన్నారు. ఉదయం 9 నుంచి 1 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో పరీక్షలకు వచ్చే వారు పాత మందుల చీటి, టెస్ట్ రిపోర్టులు ఉంటే వైద్యులకు చూపించేందుకు తీసుకురావాలని వారు సూచించారు.

## బాలికలకు ఉచితంగా హెచ్ పివి వ్యాక్సినేషన్



**శంకర్ పల్లి, మార్చి 28 (జనంసాక్షి):** శంకర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్ పి వి వ్యాక్సినేషన్ సోమవారం నుండి ఇవ్వబడుతుంది అని డాక్టర్ రేవతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇట్టి వ్యాక్సినేషన్ 14 సంవత్సరంలో పూర్తి చేసుకొని 15 సంవత్సరములు పూర్తి కానీ బాలికలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇవ్వబడుతుందని బాలికలు 01-03-2011 నుండి 28-02-2012 లోపు జన్మించిన బాలికలకు ఇవ్వబడుతుందని తెలిపారు.వ్యాక్సినేషన్ కి వచ్చే ముందు తల్లిదండ్రులు లేదా సంరక్షకులు గాని వెంట తీసుకురావాలని తెలిపారు.వీటితోపాటు ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని రావలసిందిగా తెలిపారు

# భూదాన భూములను రక్షించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలి
- భూదాన భూములను భూమి లేని, ఇళ్ళు లేని పేదలకు పంచాలి
- మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా




**ముషీరాబాద్, (జనంసాక్షి):** భూదాన భూములను రక్షించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, ప్రభుత్వం తక్షణమే స్పందించి భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న వేలాది ఎకరాల భూదాన భూములను భూమిలేని, ఇళ్ళు లేని పేదలకు పంచాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్, ఇందిరా పార్క్, ధర్నా చౌక్ లో తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షతన భూదాన భూములను పరిరక్షించి, భూ బకాసురులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వేళాది ఎకరాల భూములను భూమిలేని, ఇళ్ళు లేని నిరు పేదలకు పంపిణి చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ సర్వోదయ మండలి భారీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నా కు సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య వినోబా భావే, స్వాతంత్రం అనంతరం హైదరాబాద్ రాష్ట్రంలో భూమిలేని నిరు పేద రైతులకు భూములను పంపిణి చేసేందుకు ధనిక భూస్వాముల నుండి దాదాపు లక్ష డెభై తొమ్మిది వేల ఎకరాల భూదాన భూములను సేకరించాడని, భూదాన యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసి ఈ భూదాన భూములను పేదలకు పంపిణి చేయాలనీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పాడని గుర్తు చేసారు. అప్పటి ప్రభుత్వం కొంతవరకే ఈ భూదాన భూములను పేదలకు పంపిణి చేసిందని, నేటికీ రాష్ట్రంలో లక్ష ఎకరాల పైగా ఇంకా ఈ భూదాన భూములు పంపిణి చేయకుండా అలాగే ఉన్నాయని, వందల ఎకరాల భూదాన భూములు ఆక్రమణలు, మోసపూరిత అమ్మకాలు జరిగి అన్యాక్రాంతమైయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భూదాన భూకబ్జాదారులపై కఠిన చెర్యలు తీసుకొని, వాటిని తిరిగి స్వాధీన పరుచుకోవాలన్నారు. భూదాన్ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని భూదాన భూములను ప్రభుత్వం వెంటనే గ్రామాల్లోని నిరుపేదలకు, పట్టణాల్లో ఇళ్ళు లేని నీరు పేదలకు పంపిణి చేయాలనీ కోరారు. ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ పేదలకు పంపిణీ కోసం నిర్దేశించిన భూదాన భూములను అప్పటి భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ రాజేందర్ రెడ్డి వందలాది ఎకరాల భూదాన భూములలో తప్పుడు పత్రాలు సృష్టించి మోసపూరిత అమ్మకాలు జరిపాడని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఆయనపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వాల ఉదాసీనత వల్ల ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే వందల ఎకరాల భూదాన భూముల్లో ఇంజనీరింగ్ కాలేజీలు, పరిశ్రమలు, డైరీ ఫారంలు, అపార్ట్మెంట్ లు, విల్లాలు అక్రమంగా వెలిశాయని తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన భూదాన భూముల అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. భూదాన్ భూములు కబ్జా చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అఖిల భారత సర్వ సేవ సంఘ్ సిఫార్సు మేరకు రాష్ట్రంలో భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. గిరి ప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాదర్ బెగ్, నేతలు ఎస్. యాదమ్మ, రఘుపతి, షహీన్ బేగం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య, గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు జర్పుల శివ నాయక్, సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా యునైటెడ్ అధ్యక్షులు బి. పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ఆర్. ఝాన్సీ , జైస్వారాజ్ పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ గౌడ్, ఏం.సి పి.ఐ కేంద్ర కమిటీ సభ్యులు తుకారాం నాయక్, వర్కర్స్ పార్టీ అధ్యక్షులు పాండురంగ చారి పాల్గొన్నారు.

# నేడే వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్షలు

**సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి ఏపీఎం రామస్వామి పిలుపు**



**తలకొండపల్లి (జనంసాక్షి):** రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"అమ్మకు అక్షరమాల"ప్రోగ్రాం కేంద్రాలలో చదువుకున్న వయోజనులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(సెర్ప్)ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో ఎన్ఐఓఎస్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎపీఎం రామస్వామి పేర్కొన్నారు.శనివారం మండల మహిళా సమైక్య భవనంలో నవభారత సాక్షారత కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై అన్ని గ్రామాల విఓఏల,కు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఎపీఎం మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు అమ్మకు అక్షరమాల ప్రోగ్రాం ద్వారా ఉల్లాస్ యాప్ లో పేరు నమోదు ఉండి చదువుకున్న వయోజనాలందరు ఈ పరీక్షలను వ్రాసి సర్టిఫికెట్ ను పొందాలని సూచించారు.కనీస అక్షర పరిజ్ఞానం ఉండి,చదవడం,రాయడం వచ్చి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం,లేదా గ్రామ మహిళ సమైక్య భవనం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని,ఈ పరీక్షలను విజయవంతం చేయడానికి గ్రామల సర్పంచులు,పెద్దలు,యువకులు,ప్రత్యేక చర్యలు తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీశైలం, రాములు,దీప,విజయలక్ష్మి,వసంత,బి.రాములు,విఓఏ,లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల, మార్చి 27 (జనంసాక్షి):** యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద 9వ వార్డులో నిర్వహిస్తున్న 7వ జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బండారి శైలజాఆగి రెడ్డి, తాళ్ళపల్లి నర్సింహులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో అందుబాబులోకి డయాలసిస్ సేవలు

- చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి
- విద్యుత్ సమస్య పరిష్కారం కోసం రూ.50 వేలు అందజేత
- డయాలసిస్ రోగులకు నేనున్నానంటూ చైర్ పర్సన్ భరోసా



**చేవెళ్ల, మార్చి 28 (జనంసాక్షి):** రెండు రోజుల్లో దయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దయాలసిస్ రోగులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని.. ఆమె వెంటనే చేవెళ్లలోని దయాలసిస్ కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ దయాలసిస్ రోగులు వారు పడుతున్న కష్టాలను చైర్ పర్సన్ కు చెప్పుకున్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 30 మంది రోగులు దయాలసిస్ చేయించుకుంటున్నట్లు తెలిపారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పటాన్ చెరువు దయాలసిస్ కేంద్రానికి ముగ్గురు, శంషాబాద్ కేంద్రానికి 9, వికారాబాద్ దయాలసిస్ కేంద్రానికి 18 మంది పేషెంట్లను తరలించడం జరిగిందని రోగులు తెలిపారు. షాద్ నగర్ కు రోగులను తరలిస్తే అక్కడ దయాలసిస్ చేయడం లేదని ఆరోపించారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నెల రోజులుగా ఆర్ఎఫ్ఎ టెస్ట్ చేయడం లేదని, దీంతో ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్ కు వెల్లడంతో ప్రతీ సారి రెండు వేల వరకు ఖర్చు అవుతుందని వాపోయారు. కొత్త పేషెంట్లకు దయాలసిస్ చేసేందుకు పిస్టులా అవసరం ఉంటుందని, దీనికి ప్రత్యేక వైద్యుడు నేఫ్రాలజిస్టు అవసరం ఉందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.15 వేల నుండి 20 వేల వరకు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెఫ్రాలజిస్ట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బహుదూరంలో ఉన్న పటాన్ చెరు, శంషాబాద్, వికారాబాద్, దయాలసిస్ కేంద్రాల కు వెళ్లేందుకు ఎన్నో అవస్థలు పడాల్సి వస్తుం దని తెలిపారు. అక్కడ రోగులకు దయాలసిస్ చేసిన తర్వాత తమకు దయాలసిస్ చేస్తున్నారని, రాత్రి 8 గం.లకు దయాలసిస్ స్టార్ట్ చేస్తే మధ్య రాత్రి 12 అవుతుందని, దీంతో ఇంటికి వచ్చే పరిస్థితి లేక అక్కడే రాత్రి ఉండాల్సి వస్తుందన్నారు. దోమలకు నిద్ర పట్టక రాత్రంతా జాగారం చేసి తిరిగి మరుసటి రోజు ఇంటికి చేరుకుంటున్నాయని వాపోయారు. దయాలసిస్ రోగుల సమస్యలను సానుకూలంగా విన్న చైర్ పర్సన్స్ వెంటనే ఆసుపత్రి సూపరిండెంట్ డా.రాజేంద్రప్రసాద్, దయాలసిస్ నిర్వహకులు సమీర్ కు ఫోన్ చేసి పరిస్థితిని తెలుసుకున్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని, కేబుల్ వైరు కట్ కావడంతో కరెంట్ సరఫరా నిలిచి పోయిందని ఆసుపత్రి సూపరిండెంట్ తెలిపారు. ముందస్తుగా కరెంట్ కేబుల్ వైరు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించాలని చైర్ పర్సన్ ఆదేశించారు. ఇందుకు అవసరమయ్యే ఖర్చులను తాను భరించనున్నట్లు ఆమె తెలిపారు. వెంటనే రూ.50 వేల నగదును అందించారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరించి చేవెళ్లలో దయాలసిస్ సేవలను అందు బాటులోకి తీసుకు రావాలని ఆమె ఆదేశించారు. దయాలసిస్ రోగులకు నేనున్నానంటూ చైర్ పర్సన్ భరోసా ఇచ్చారు. ఆమె వెంట సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శిరీష, తేజశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణాగౌడ్, సాయి రెడ్డి ఉన్నారు.

# నీటి సంరక్షణపై అవగాహన సదస్సు



**పరిగి (జనంసాక్షి):** మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం ను పురస్కరించుకుని మార్చి 28 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిర్సంపల్లి లో జిల్లా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో సహాయ సంస్థ సహకారంతో నీటి సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పచ్. విజయలక్ష్మి ఉప సర్పంచ్ బి. తిరుపతయ్య, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్. స్వరూపా దేవి, ఎం డి. వజ్జి యుద్దీన్, అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్, భాగ్య, అసిస్టెంట్ జియో ఫిజిసిస్ట్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి గారు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు. శ్రీ వోర్సు రవి, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి, వికారాబాద్ మాట్లాడుతూ... నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలనీ, నీటి వినియోగం పై సరైన అవగాహన కల్గి ఉండాలని నీటినీ కాపాడే వివిధ పద్ధతులు గురించి,మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి వివరించారు. అనం తరం పాఠశాలలో నీరు మరియు లింగ సమానత్వం అనే అంశంపై నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానంతో పాటు కార్యక్రమం లో పాల్గొన్న వివిధ అధికారులకు, రైతులకు సన్మానం, మెమెంటోలతో సత్కారం చేశారు. నీటి ప్రతిజ్ఞ చేయించి ప్రోగ్రాం ని ముగించడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుత పాలనకు నిదర్శనం

**దేవనూర్ మాజీ సర్పంచ్ బిజేపి మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్**



**తాండూరు(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాధ్యతాయుత పాలన కు నిదర్శనమని దేవనూర్ మాజీ సర్పంచ్ బిజేపి మండల అధ్యక్షుడు ఆకుల శివ కుమార్ పేర్కొన్నారు.శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాలాల మండల అధ్యక్షుడు ఆకులు శివకుమార్ మాట్లాడుతూ పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతూ, ద్రవ్యోల్బణం భారంగా మారుతున్న ఈ సమయంలో చాలా దేశాలు ఆ భారాన్ని నేరుగా ప్రజలపై మోపుతున్నాయి.భారత్ మాత్రం వాటికి భిన్నంగా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా కీలక నిర్ణయం తీసుకుందన్నారు. పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటర్‌కు రూ. 13 నుంచి రూ.3. లకు గణనీయంగా తగ్గించగా, డీజిల్‌పై ఉన్న 10 రూ.లను పూర్తిగా తగ్గించిందన్నారు. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ప్రజలే ప్రథమ ప్రాధాన్యం అనే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బాధ్యతాయుత పాలనకు నిదర్శనమని ఆకుల శివకుమార్ కొనియాడారు.

# నిశ్శబ్ద ప్రపంచంలో గెలుపు కేతనం

**హెలెన్ కెల్లర్ బధిర విద్యార్థుల వీడ్కోలు**



**మల్కాజిగిరి (జనంసాక్షి):** మాటలు రాకపోయి నా వారి సైగల్లో అనంతమైన భావం ఉంది, వినికిడి లేకపోయినా వారి గుండె చప్పుడులో అద్భుతమైన ఆత్మవిశ్వాసం ఉట్టిపడింది. హెలెన్ కెల్లర్ విద్యాసంస్థకు చెందిన బీకాం బధిర విద్యార్థుల వీడ్కోలు వేడుక నేరెడ్ మెట్ లోని కటికనేని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో శనివారం భావోద్వే గాల మధ్య అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వైకల్యం శరీరానికే కానీ ప్రతిభకు కాదని, పారాలిం పిక్స్‌లో పతకాలు సాధిస్తూ వీరు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని" కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సైన్ లాంగ్వేజ్‌కు పార్లమెంటులో గుర్తింపు లభించిం దని, దివ్యాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ అండగా ఉంటున్నామని పేర్కొన్నారు. సంస్థ చైర్మన్ పటాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ, గత 40 ఏళ్లుగా వేలమంది బధిర విద్యార్థులను గెజిటెడ్ ఆఫీసర్లుగా, నిపుణులుగా తీర్చిదిద్దడం తమకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు తమ మూడేళ్ల కళాశాల జ్ఞాపకాలను సైగలతో నెమరువేసుకుంటూ, గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు పలికిన తీరు అందరినీ కదిలించింది.అనంతరం సాంస్కృతిక ప్రదర్శ నల్లో ప్రతిభ చాటినకి ఎంపీ నగదు బహుమతు లు,మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ప్రిన్సిపాల్ అంజయ్య, నాయకు లు గోపు రమణారెడ్డి,ఉపేందర్ రెడ్డి,కొల్లి నాగేశ్వ రరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**యజ్ఞం,వ్రతాన్ని నిర్వహించిన సర్పంచ్ రజిత రాజు నాయక్**

**తలకొండపల్లి (జనంసాక్షి):** మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఉన్న ఆలయం లో ఆంజనేయస్వామికి శనివారం సర్పంచ్ రజిత రాజు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ రజిత రాజు నాయక్ మాట్లాడుతూ..ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించిన మరుసటి రోజున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో యజ్ఞాన్ని,రథాన్ని నిర్వహించడం సాంప్రదాయమని తెలిపారు.స్వామివారి చల్లని చూపుతో గ్రామంలో ప్రజలందరూ సంతోషంగా జీవించి పాడిపంటలు సమృద్ధిగా పడేందుకు ఆలయంలో యజ్ఞాన్ని,వ్రతాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహా,వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి,శారద,షేక్ ఫరీదా,నాయకులు ఎగిరిశెట్టి యాద గిరి,చందు,కృష్ణారెడ్డి,అశోక్,మల్లేష్,గోపాల్ రెడ్డి, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 177వ అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధిలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమ ంలో భాగంగా శనివారం 177వ అన్నదాన కార్యక్రమాన్ని గంగారంలోని ఫౌండేషన్ కార్యాల యంవద్ద ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 2 వేలకు పైగా అన్నార్తులు పాల్గొని అన్న వితరణను స్వీకరిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉందని, ప్రతి శనివారం కచ్చితంగా తమకు ఓ పూట పట్టణం లభిస్తుందన్న భరోసా గత 176 వారాలుగా లభించడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. ఆకలితో అన్నదాన కార్యక్ర మానికి ఎంతమంది వచ్చినా కాదనకుండా అన్న విత రాలను చేపడుతున్న హోప్ ఫౌండేషన్ ప్రతి నిధులు, చైర్మన్ కొండా విజయ్ కుమార్ అందరి ఆశీస్సులతో ఇలాంటి అన్నదాన కార్యక్ర మాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుం టూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయ డంపట్ల హోప్ ఫౌండే షన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్‌కు వారు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తండ్రిని గొడ్డలితో నరికి చంపిన కుమారుడు

- మద్యం మత్తులో భార్య కూతురు ను నిత్యం వేధించేవాడు
- ఆవేశానికి లోనై తండ్రిని గొడ్డలితో హతమార్చాడు



**పెద్దేముల్ మార్చి28(జనంసాక్షి) :** తండ్రిని గొడ్డలితో నరికి చంపిన ఘటన పెద్దేముల్ మండలం బాయిమీది తండాలో చోటు చేసుకుంది.తాండూర్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు రాథోడ్ లోక్య నాయక్,(50)భార్య బిక్కి బాయి వారి కి ముగ్గురు సంతానం. మృతుడు లోక్య నాయక్ మద్యానికి బానిసై తరచుగా తన భార్యను,చిన్న కుమార్తెను ప్రతిరోజు వేధించేవాడు. ఈ క్రమంలో, మార్చి 27వ తేదీ ఉదయం లోక్య నాయక్ తన భార్యను,ఇంట్లోనే ఉంటున్న చిన్న కుమార్తెను తీవ్రంగా కొట్టడంతో బాధితురాలు బిక్కి బాయి వెంటనే హైదరాబాద్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కుమారుడు రాథోడ్ సునీల్ నాయక్ (34) కు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. తల్లి ఫోన్ చేసిన వెంటనే సునీల్ తన స్వగ్రామమైనటువంటి బాయి మీది తండాకు చేరుకొని తల్లి, చెల్లెలిని కొట్టిన విషయంలో తండ్రితో వాగ్వాదానికి దిగాడు. మాట మాట పెరగడంతో ఆవేశానికి లోనైన సునీల్ నాయక్, ఇంట్లో ఉన్న గొడ్డలితో తండ్రి మెడ, దవడ, తల వెనుక భాగంలో బలంగా కొట్టాడు. దీనితో లోక్య నాయక్ రక్తపు మడుగులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్దేముల్ ఎస్సై, ప్రశాంత్ వర్ధన్ తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి. సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.నిందితుడు రాథోడ్ సునీల్ నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని, మృతదేహాన్ని శవ పంచ నామా నిమిత్తం తాండూరు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు



# దస్య బావోజీ ఆలయంలో ప్రత్యేక పూజలు

### పెద్ద ఎత్తున పాల్గొన్న గిరిజనులు

**తలకొండపల్లి మార్చి 28(జనంసాక్షి):** గిరిజనుల ఆరాధ్య దైవం దస్య బావోజి స్వామికి గిరిజనులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు.మండల పరిధిలోని కోరింతకుంట తండా గ్రామ పంచాయితీ పరిధిలోని దస్య బావోజి స్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు.అనంతరం సర్పంచ్ సరోజ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. స్వామి వారి కృప తాండ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బారాస నాయకులు గట్టు ఇప్పలపల్లి వార్డు మెంబర్ మోకురాల అశోక్ గౌడ్,రంగారెడ్డి జిల్లా పట్టు పారిశ్రామిక జిల్లా అధ్యక్షులు శక్రు నాయక్,వార్డు సభ్యులు వినోద్ కుమార్,రమేష్ నాయక్,దాసు నాయక్,భక్యా నాయక్,హరిలాల్,నరేష్,దేవ్ సింగ్, కుమార్, శ్రీను, మల్లేష్, తాండ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలకే పెద్ద పీట



**మర్పల్లి మార్చి 28 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలకే పెద్ద పీట వేసిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచ్ మధుగు రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 76 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 36 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ఎక్కడా ఆపకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, అనారోగ్యంతో ఇబ్బంది పడే పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవనిలా మారిందని వారు కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. అభివృద్ధి పథకాలతో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని గుర్తు చేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పురుషోత్తం, ఉప సర్పంచ్ ప్రభు,కొంశేట్పల్లి సర్పంచ్ రఫీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్ (లడ్డు) భరత్, మారుతి, దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి నాగేష్, సలీం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తక్కలి శివ, దివాకర్, మన్నె పాండు, సురేష్, తుమ్మలపల్లి సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గత ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న

# సర్పంచులకు ప్రశంసా పత్రాలు

- ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి చేతుల మీదుగా సన్మానం

**మోమిన్‌పేట, మార్చి 28 (జనం సాక్షి):** గత ఐదు రోజులుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిపిఆర్‌సి భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు నిర్వహించిన శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోసిగి సురేందర్‌లకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, జిల్లా స్థాయి అధికారులు ప్రశంసా పత్రాలు అందించడం తమకు మరింత బాధ్యత అప్పగించినట్లు అవుతుందని తెలిపారు. తమ గ్రామాలను సమస్యలు లేని ఆదర్శ గ్రామాలు గా తీర్చిదిద్దేందుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఎన్కేపల్లి, కొత్త కోల్కొంద గ్రామాలను జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు వార్డు సభ్యులు, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో కృషి చేస్తామని స్పష్టం చేశారు. శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన అన్ని గ్రామాల సర్పంచులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.




# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతి ఒక్కరైతు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ సర్పంచ్ జి శంకరప్ప

**మోమిన్ పేట మార్చి 28 (జనం సాక్షి) :** గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశు కాపర్లు వ్యవసాయ రైతులు అభివృద్ధి చేసుకోవాలని అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ జి శంకరప్ప పేర్కొన్నారు శనివారం అమ్రాది కలానుమరియు రామ్ నాథ్ గూడ్ పల్లి గ్రామాలలో ఉచిత గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 96 పశువులకు టీకాలు వేయడం జరిగింది.

ఈ కార్యక్రమం మండలంలో నెలరోజులపాటు మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకుఅన్ని గ్రామాలలో జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్.. గీత గ్రామ సర్పంచ్ శంకరప్ప మండల పశు వైద్య సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి రైతులు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ సిటిజన్ల భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### - అధ్యక్షులు తుంగతుర్తి రవి



**బోడుప్పల్– జనంసాక్షి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి, 10వ డివిజన్ పీర్జాదిగూడలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వీ ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల అనుభవం, మార్గదర్శకత్వం వెలకట్టలేనివని కొనియాడారు. మేడిపల్లి సీనియర్ సిటిజన్ల కోసం నిర్మించతలపెట్టిన భవనానికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని,అలాగే భవన నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేందుకు సంబంధిత అధికారుల దృష్టికి మరియు పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు నర్సింహా రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రామచంద్ర మూర్తి, రాష్ట్ర బాధ్యులు మోహన్ రావు, సావిత్రి, వెంకటయ్య గౌడ్, పీర్జాదిగూడ మరియు మేడిపల్లి యూనిట్ అధ్యక్షులు ఎస్. చిరంజీవి రావు, ప్రధాన కార్యదర్శి సల్ల సురేందర్, జాయింట్ సెక్రటరీ మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీరాములు మరియు సీనియర్ సిటిజన్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.